16756 వద్ద నిరోధం



సమీక్ష: బలహీన అంతర్జాతీయ సెంటిమెంటు, ఎఫ్ఐఐల భారీ విక్రయాలు, రూపాయి క్షీణత, ఎస్బీఐ రేటింగ్ తగ్గింపు వంటి పరిణామాలు దేశీయ మార్కెట్లపై గత వారం ప్రభావం చూపాయి. చైనా తయారీ గణాంకాలు, ఐరోపా మార్కెట్ల అనిశ్చితుల కారణంగా మార్కెట్లు ప్రతికూలంగా ప్రారంభమయ్యాయి. గ్రీసు సహాయ ప్యాకేజీ వాయిదాతో పాటు ఎస్బీఐ రేటింగ్‌ను అంతర్జాతీయ రేటింగ్ సంస్థ మూడీస్ 'డి-' నుంచి 'సి+'కు తగ్గించడంతో సూచీలు మరింత దిగజారాయి. తరువాత అమెరికా, ఐరోపా మార్కెట్ల రికవరీతో కాస్త తేరుకుంది. మొత్తం మీద సెన్సెక్స్ గత వారం 221 పాయింట్ల నష్టాన్ని పొందింది. 16233 వద్ద ముగిసింది.

ఎఫ్ఐఐల తీరు: బలహీన అంతర్జాతీయ మార్కెట్లు, రూపాయి క్షీణతల కారణంగా ఎఫ్ఐఐలు విక్రయాలను కొనసాగించారు. రూ.3,028 కోట్ల విలువైన నికర అమ్మకాలు జరిపారు. మ్యూచువల్ ఫండ్లు సైతం ఒత్తిడి నేపథ్యంలో రూ.141 కోట్ల మేరకు విక్రయాలు చేశాయి.

రంగాల వారీగా: ఎస్బీఐ రేటింగ్ తగ్గుదలతో పాటు, వడ్డీ రేట్ల ఆందోళనల నేపథ్యంలో బ్యాంకింగ్ షేర్లు కుంగాయి. అంతర్జాతీయ మార్కెట్ల ధోరణుల మధ్య స్థిరాస్తి, విద్యుత్ రంగాల్లో విక్రయాల ఒత్తిడి కనిపించింది. గత నెలలో చాలా వరకు నష్టాలతో కొనసాగిన యంత్ర పరికరాల సూచీ షార్ట్ కవరింగ్ వల్ల లాభాలను మూటగట్టుకొంది. వాహనాలు, మన్ని, చైన వినియోగ వస్తువుల రంగాలు కూడా పురోగమించాయి. వారాంతానికి లాభపడ్డ, నష్టపోయిన షేర్ల నిష్పత్తి 2:1గా నమోదవడం బట్టి చూస్తే, మార్కెట్ విస్తృతి సానుకూలంగా కనిపిస్తోంది.

ఈ వారంపై అంచనాలు: ఒకటి రెండు నెలలుగా 15700-15800 స్థాయిల వద్ద సెన్సెక్స్‌కు బలమైన మద్దతు కనిపించింది. ఈ స్థాయిల కన్నా దిగువన మార్కెట్ ముగిస్తే, మరింత కిందకు వెళ్తుందని అంచనా వేయవచ్చు. ఏదైనా రికవరీ జరిగితే మాత్రం 16700-17000 స్థాయిల వద్ద నిరోధం ఎదురవ్వొచ్చు. అంతర్జాతీయ సరకుల ధరలు పెరిగినందున లోహ షేర్లకు మద్దతు లభించవచ్చు. అదే సమయంలో చమురు మార్కెటింగ్ కంపెనీలపైన ఒత్తిడి పడొచ్చు.

ప్రభావిత అంశాలు: దేశీయ మార్కెట్లకు అంతర్జాతీయ మార్కెట్లు దిశానిర్దేశం చేయవచ్చు. 13న జరగనున్న గ్రూప్ ఆఫ్ ట్వంటీ (జి- 20) సమావేశ పరిణామాలు; 12న ఐఐపీ; 14న ద్రవ్యోల్బణం గణాంకాలు కూడా మార్కెట్‌పై ప్రభావం చూపనున్నాయి. ప్రభుత్వం ప్రకటించనున్న ప్రతిపాదిత టెలికాం ముసాయిదా విధానాన్ని కూడా మార్కెట్ గమనించనుంది. త్రైమాసిక ఫలితాలు, రూపాయి మారక విలువ, ఎఫ్ఐఐల ధోరణిని కూడా పరిశీలించనుంది. అంతర్జాతీయంగా ఎఫ్ఎమ్ఓసీ సమావేశం, నిరుద్యోగ గణాంకాలు, రిటైల్ విక్రయాలపై కూడా మదుపర్లు దృష్టి సారించాల్సి ఉంటుంది.

తక్షణ మద్దతు స్థాయిలు: 16142, 15988, 15745

తక్షణ నిరోధ స్థాయిలు: 16446, 16756, 16890

మార్కెట్‌కు తక్షణ నిరోధ స్థాయి 16756 వద్ద ఉంది.

– సతీశ్ కంతేటి, జెన్ మనీ